క్లుప్తంగా

వీడ్కోలు



మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గానికి సన్మానం చేసి సత్కరించి వ్యవసాయ మార్కెట్ అధికారులు, సిబ్బంది గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఏఎంసీ చైర్ పర్సన్ బజ్జూరి ఉమాపిచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ సుధాగాని మురళి, డైరెక్టర్లను సన్మానించి వారి పదవీ కాలంలో అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. మార్కెట్ సెక్రటరీ రాజేందర్, సూపర్ వైజర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

కమిటీ సమావేశం

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ పట్టణ బొడ్రాయి పునః ప్రతిష్ఠాపన కమిటీ అత్యవసర సమావేశం చైర్మన్ రాంమోహన్ రెడ్డి అధ్యక్షతన బొడ్రాయి గురువారం నిర్వహించారు. బొడ్రాయి పునః ప్రతిష్ఠాపనలో కార్యక్రమాలు చేయుటకుగాను రజక సంఘం నాయకులతో చర్చలు జరిపారు.

నిత్యాన్నదానం

కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లిలో శాంతిచేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామగిరి అమరేంద్రాచారి, సర్పంచ్ నీలం యాకయ్య, లింగరాజు, మల్లేశం, జెడ్పీఎస్ఎస్ హెచ్ఎం రుక్మొద్దిన్, హెచ్ఎం సోమిరెడ్డి పాల్గొన్నారు.

నియామకం

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ పదవీ కాలం ముగియటంతో ప్రభుత్వం, మార్కెటింగ్ శాఖ ఉన్నత అధికారులు మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అజ్మీరా రాజును ఏఎంసీ పర్సన్ ఇన్‌చార్జ్‌గా నియంచారు. ఈమేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేశారని ఏఎంసీ సెక్రెటరీ రాజేందర్ తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ నూతన కార్యవర్గ నియామకం జరిగేంత వరకు రాజు విధుల్లో కొనసాగనున్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

పెద్దవంగర: బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే సబ్బండ వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. గురువారం మండలంలోని రాజ్‌మాన్ సింగ్ తండాలో గ్రామ అధ్యక్షుడు జాటోతు కిషన్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బూత్ కమిటీ ఎన్నిక చేపట్టారు. శ్రీరాం సంజయ్, సర్పంచ్ పటేల్ నాయక్, సోమన్న పాల్గొన్నారు.

పదోన్నతులు చేపట్టాలి

గార్ల: ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి భద్రునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఎంపీపీ శివాజీచౌహాన్ ఆవిష్కరించారు. తహసీల్దార్ రాము, ఎంపీడీఓ రవీందర్, సుందర్‌కుమార్, భాస్కరరావు, శివరాంప్రసాద్, స్వర్ణలత, రాజేశ్వరి, సుశీల, షరీఫ్, సుజాత, వెంకట్రావ్ పాల్గొన్నారు.

గుంతలు పూడ్చిన పోలీసులు



పెద్దవంగర: తొర్రూరు–తిర్మలగిరి ప్రధాన రహదారిపై చిన్నవంగర సమీపంలోని రహదారి గోతులమయంగా మారింది. దీంతో గురువారం ఎస్సై రియాజ్ పాషా డస్టు తెప్పించి రోడ్డుపై ఉన్న గుంతలను సిబ్బందితో కలసి పూడ్చి, ప్రధాన రహదారిపై ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపట్టారు. గుంతలను పూడ్చడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఊరెళ్తే సమాచారం ఇవ్వండి

బయ్యారం: మండలంలో ఇటీవల వరుస దొంగతనాలు జరుగుతున్నందున ఎవరైనా ఇంటికి తాళం వేసి ఊరు వెళితే తప్పనిసరిగా స్థానిక సర్పంచ్, కార్యదర్శికి సమాచారం ఇవ్వాలని ఎస్సై రమాదేవి గురువారం ఒక ప్రకటనలో సూచించారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే 100కు ఫోన్ చేయాలని తెలిపారు.

వెయింగ్ మిషన్ల పంపిణీ

గూడూరు: అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల బరువు తెల్సుకోవడానికి జీపీ పరిధిలోని 5 అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లకు సర్పంచ్ నూనావత్ రమేష్ గురువారం సీడీపీఓ నీలోఫర్ అజ్మీ చేతుల మీదుగా వేయింగ్ మిషన్లు అందించారు.

విద్యార్థులకు అల్పాహారం

కొత్తగూడ: పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు తడకమల్ల లాస్య ఆర్థిక సాయం అందించారు. పొగుళ్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుమ్మడి లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం, సాయంత్రం అల్పాహారం అందించాలనే లక్ష్యంతో లాస్య రూ.10వేలు అందించారు.

బాధ్యతాయుత విధులతో గుర్తింపు



వీడ్కోలు పలుకుతున్న అధికారులు, సిబ్బంది

మహబూబాబాద్ రూరల్ : పనిచేసినన్ని రోజులు మనం నిర్వర్తించిన భాధ్యతలు, మన నీతి నిజాయితీలే మన విలువలను తెలియజేస్తాయని బదిలీపై వెళ్తున్న సబ్ జైల్ సూపరింటెండెంట్ నర్మెట చంద్రశేఖర్ అన్నారు. బదిలీపై వెళ్తున్న మహబూబాబాద్ సబ్ జైల్ సూపరింటెండెంట్ నర్మెట చంద్రశేఖర్‌కు జైలు అధికారులు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. జైలు సూపరింటెండెంట్ మల్లెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అధికారులు, జవాన్లు వీడ్కోలు పలికారు. జైలు అధికారులు పట్టేం భిక్షపతి, మద్దెర్ల రవీందర్, సిటిజన్ ఫోరమ్ సభ్యుడు శంతన్ రామరాజు, బొల్లు నారాయణ, ఇఫ్తికార్ అహ్మద్, సదా నిరంజన్, శిరిప్రసాద్, చీనూరి రవి, బోడ వెంకన్న, కుమారస్వామి, రాజేంద్రప్రసాద్, కందిమల్ల, పుప్పాల రాజు, ప్రభాకర్, దూద్య, స్వరూప, బాలాద్రి, జైపాల్ రెడ్డి, చాంద్ పాషా, మురళి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన సర్పంచ్



సర్పంచ్‌ని పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరిప్రియ

బయ్యారం: మండలంలోని నారాయణపురం సర్పంచ్ మాధవి గురువారం న్యూడెమోక్రసీ పార్టీలో నుంచి తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉనికి కోసమే ప్రతిపక్షపార్టీలు బీఆర్ఎస్‌పై ప్రచారాలు చేస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో గణేష్, రాంమూర్తి, సత్యనారాయణ, సోమిరెడ్డి, ఉప్పలయ్యయాదవ్, శ్రీను, లక్ష్మణ్‌నాయక్, బాలయ్య, నరేష్, హరీశ్, జగదీశ్, మల్లయ్య, తారాచంద్, నరేందర్ పాల్గొన్నారు.

బాలికల భద్రతే షీ టీం లక్ష్యం



మాట్లాడుతున్న సీఐ మోహన్

మహబూబాబాద్ అర్బన్ : బాలికలు, మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని సీసీఎస్ సీఐ మోహన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో గురువారం సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మోహన్ మాట్లాడారు. ఎక్కడైనా ఆకతాయిలు భయాందోళనకు గురిచేసినా, వేధించిన వెంటనే 100, 181కి ఫోన్ చేయాలని సూచించారు. బాలికలను మహిళలను వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై దృష్టి సారించాలని చెప్పారు. బ్యాంకు ఖాతా నుంచి డబ్బు పోతే 1930 టోల్ ఫ్రీ నంబర్కు డయల్ చేయాలని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం పొడుగు నరసయ్య, ఏఎస్సై ఆనందం, శ్రీకాంత్, పార్వతి, ఊర్మిళ, జయ శ్రీ, సుప్రజ పాల్గొన్నారు.

మహిళలకు అండగా సఖి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్, తదితరులు

తొర్రూరు: బాధిత మహిళలకు సఖి కేంద్రం భరోసాగా నిలుస్తుందని జెడ్పీఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని వెలికట్టలోని పంచాయతీ కార్యాలయంలో సఖి కేంద్రం సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సఖి సెంటర్ హెల్ప్‌లైన్ నంబర్ 181 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సంద్భంగా జెడ్పీఫ్లోర్ లీడర్ మాట్లాడారు. గృహహింస, వరకట్నం, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, దత్తత, మోసపోవడం తదితర సమస్యలపై సఖి కేంద్రంలో పరిష్కారం లభిస్తుందన్నారు. మహిళలకు ఏదైనా సమస్య తలెత్తితే 181 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పోసాని పుష్పలీల, ఉప సర్పంచ్ ధీకొండ యాకన్న, పంచాయతీ కార్యదర్శి రమేష్, పోసాని రాములు, హెచ్ఎం శ్రీనుబాబు, సఖి సెంటర్ లీగల్ సలహాదారులు పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి

మరిపెడ: జిల్లాలోని గూడూరు మండల కేంద్రంలో జరుగు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నార్త్ ఈస్ట్ తెలంగాణ రీజనల్ కమిటీ సభ్యుడు కామ్రేడ్ పెనక వెంకన్న సంతాప బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ సంఘం తొర్రూర్ డివిజన్ కార్యదర్శి అవకుంట్ల సాయన్న అఖిలభారత రైతు కూలీ సంఘం డివిజన్ కార్యదర్శి జాటోతు బిక్షపతి లు కోరారు. ఈ మేరకు మరిపెడలో గురువారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. మాలోతు మంజూ, భూక్య రాములు, వెంకన్న, రాజు, బోజ్జ పాల్గొన్నారు.

డోర్నకల్: గూడూరులో ఈ నెల 11న జరిగే స్తూపావిష్కరణ బహిరంగసభను విజయవంతం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి యాసా వెంకటనారాయణ కోరారు. డోర్నకల్‌లో గురువారం బహిరంగసభకు చెందిన ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించిన వెంకటనారాయణ మాట్లాడారు. లింగ్యా, తాజ్‌పాషా, శ్రీనివాస్, నున్నా ఉపేందర్, చిన్నం వెంకన్న, వెంకన్న పాల్గొన్నారు.

వివిధ సంఘాల క్యాలెండర్ల ఆవిష్కరణ

కురవి: సీరోలు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో టీఎస్ యూటీఎఫ్ 2023 క్యాలెండర్‌ను ఎస్సై ఎల్.నరేష్ గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్, మంజుల, కె.శంకర్, జి.బాలునాయక్, లక్ష్మీనర్సయ్య, రమ్య, హరిక, కల్పన పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. రాష్ట్రంలో ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా గుర్తింపు పొందినందున ఎస్సై ఎల్.నరేష్‌ను వీరభద్రస్వామి ఆలయ ధర్మకర్త పెద్దబోయిన శ్రీశైలం, నాయకులు కల్లెపు పవన్, బండారు మహేష్, వెంకట్, వినయ్, ఉదయ్ అభినందించారు.

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో తెలంగాణ టీచర్స్ యూనియన్ 2023 నూతన సంవత్సరం, క్యాలెండర్, డైరీని డీఈఓ రామారావు గురువారం ఆవిష్కరించారు. టీటీయూ జిల్లా అధ్యక్షుడు భిక్షంగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకన్న, వీరభద్ర, ప్రసాద్, ప్రమోద్ కుమార్, శ్రీనాథ్, డేవిడ్ రాజ్, రాజేష్, శ్రీరాములు, బుచ్చయ్య పాల్గొన్నారు.

గుణాత్మక విద్యను అందిపుచ్చుకోవాలి

తొర్రూరు: ప్రభుత్వ పాఠశాలల్లో అందించే గుణాత్మక విద్యను అందిపుచ్చుకోవాలని ఎంఈఓ గుగులోతు రాము అన్నారు. మండలంలోని కర్కాల ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థుల ఫొటోలతో కూడిన క్యాలెండర్లను ఎంఈఓ ఆవిష్కరించారు. హెచ్ఎం పులి ముత్తిలింగం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంఈఓ మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శేఖర్, ఉపాధ్యాయులు రాజేశ్వర్, స్థానికులు సురేందర్, రాజలింగం, వెంకన్నలు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం



నెల్లికుదురు: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి అన్నారు. మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీబీవీ, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం మైరాడా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కాటన్ కనెక్ట్ వారి ఆర్థిక సహకారంతో స్కూల్ ఆక్టివిటీ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడారు. వ్యక్తిగత పరిశుభ్రత, బాల కార్మిక నిర్మూలనపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో రవీందర్, రాశి, వెంకటరాజయ్య, ఖలీద్‌మహ్మద్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

మహబూబాబాద్ అర్బన్ : జిల్లా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 8వ తేదీ నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమవుతుందని లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్ రావు గురువారం తెలిపారు. గెలుపొందిన జట్టుకు ప్రథమ బహుమతిగా రూ.30వేల నగదు, ద్వితీయ బహుమతిగా రూ.20వేలు అందజేస్తామన్నారు. సయ్యద్ జాకీర్ హుస్సేన్, సందీప్ నాయక్, శ్రీపాల్, సాయి, మహేష్, భరత్ పాల్గొన్నారు.

మరిపెడ రూర్: నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మరిపెడ మండలం తాళ్లఊకల్ రెవెన్యూ పరిధిలోని చింతలగడ్డతండాలో జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు సేవలాల్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గుగులోతు రాజు గురువారం తెలిపారు. మొదటి బహుమతిగా రూ.20,016, ద్వితీయ బహుమతిగా రూ.15,016 టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదగా అందజేనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు సెల్: 78939 98562, 79891–94899 నంబర్ల ద్వారా సంప్రదించాలని సూచించారు.

రేపు విద్యార్థులకు స్పెల్ విజార్డ్ ఇంగ్లిష్ పోటీలు

మరిపెడ: ఈ నెల 7న మండల స్టోరీ, టెల్లింగ్ స్పెల్ విజార్డ్ ఆంగ్ల పోటీలు నిర్వహించనున్నట్లు ఎల్టా మండల కన్వీనర్ సురేష్‌కుమార్, కోకన్వీనర్ రాజు తెలిపారు. వారు మాట్లాడుతూ మండల స్థాయిలో ఎంఈఓ కన్వీనర్‌గా ఉంటారన్నారు. విద్యార్థుల్లో భయాన్ని తొలగించేందుకు ఎల్టా పాఠశాల స్థాయి నుంచి పోటీలను నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లో 8వ తరగతి చదివే విద్యార్థులకు ఈ పోటీలు మరిపెడ జెడ్పీహెచ్ఎస్‌లో శనివారం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ పోటీలో ఎంపికైన విద్యార్థులు మండల, జిల్లా, రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు ఎల్టా నిపుణుల బృందం ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తుందన్నారు. మండలంలోని హైస్కూళ్లకు చెందినన విద్యార్థులు ఉదయం 9.30గంటలకు మరిపెడ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు రావాల్సిందిగా సూచించారు.

నెల్లికుదురు: మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్‌లో ఈనెల 7న మండలస్థాయి స్టోరీ టెల్లింగ్, స్పెల్ విజార్డ్ పోటీలను నిర్వహించనున్నట్లు మండల ఆంగ్ల భాషా కన్వీనర్ జావిద్ గురువారం తెలిపారు.

గార్ల: జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పాఠశాల 8, 9వ తరగతి విద్యార్థులకు విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు మండల ఎల్టా కన్వీనర్, ఉపాధ్యాయుడు భాస్కరరావు గురువారం తెలిపారు.

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్‌లో ఈనెల 7న మండలస్థాయి స్టోరీ టెల్లింగ్, స్పెల్ విజార్డ్ పోటీలను నిర్వహించనున్నట్లు ఈఎల్‌టీఏ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆజాద్ చంద్రశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

మహబూబాబాద్ అర్బన్: ఆంగ్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇంగ్లీష్‌లాంగ్వేజీపై పాఠశాల స్థాయిలో స్టోరీటెల్లింగ్, స్పెల్ విజార్డ్ మండల స్థాయి ఆంగ్ల పోటీలు ఈ నెల 7న ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్నట్లు ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తడకమల్ల బ్రహ్మం, రాంమోహన్ గురువారం తెలిపారు.

బయ్యారం: ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7న బయ్యారంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రతిభాపోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ మండల కన్వీనర్ ధనుంజయ తెలిపారు. గురువారం బయ్యారంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 8, 9వ తరగతుల విద్యార్థులు పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు వీరన్న, సాధ్వీమణి, వెంకన్న, జయరాజ్, సరిత తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సహకారం మరువలేనిది

తొర్రూరు: నేరాల ఛేదనలో జర్నలిస్టులు పోలీసులకు అందిస్తున్న సహకారం మరువలేనిదని డీఎస్పీ రఘు అన్నారు. ఈ నెల 8న హైదరాబాద్‌లో నిర్వహించే టీయూడబ్ల్యూజే రాష్ట్ర ద్వితీయ మహాసభల పోస్టర్లను గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో డీఎస్పీ ఆవిష్కరించారు. మరిపెడ సీఐ సాగర్‌తో కలిసి డీఎస్పీ మాట్లాడారు. కార్యక్రమంలో తీగల కృష్ణారెడ్డి, జలగం శేఖర్, గజ్జెల వినోద్‌రెడ్డి, దేవరకొండ కృష్ణ ప్రసాద్, నారాయణరాజు, సాదు సుమన్, యాకాంతం, ఇమ్మడి రాంబాబు, శ్రీధర్ పాల్గొన్నారు.

అవయవదానంపై అవగాహన

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం అవయవదానంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అవయవదాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ.. చనిపోయిన తర్వాత నేత్ర, శరీర అవయవాలను మరొకరికి ఉపయోగపడేవిధంగా అవయవాలను దానం చేయాలన్నారు. వివిధ కారణాలతో వ్యక్తి చనిపోయినప్పటికీ మరొకరి ప్రాణాన్ని నిలపవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రవి కుమార్, పోలీస్ సిబ్బంది రాము, హైమ, కిషన్ ఉన్నారు.

స్తూపం ఆవిష్కరణ

బయ్యారం: మండలంలోని కోయగూడెంలో ఇటీవల మృతి చెందిన ఎన్డీ కార్యకర్త పూసం రామారావు అలియాస్ ప్రవీణ్ స్మారకస్తూపాన్ని గురువారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పీడిత ప్రజల విముక్తి కోసం అజ్ఞాత జీవితం గడిపిన రామారావు మృతి విప్లవోద్యమానికి లోటు అన్నారు. మురళీకృష్ణ, పామ్మయ్య, నాగేశ్వరరావు, భిక్షం, కొమరయ్య, లింగన్న, బుచ్చక్క, రమేష్, కృష్ణ, పాషా, నారాయణ పాల్గొన్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించాలి



వినతి పత్రం అందజేస్తున్న అజయ్‌సారథి

మహబూబాబాద్: మానుకోట మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లిలో 24 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న 42 కుటుంబాలకు ప్రధాన రోడ్డు సౌకర్యం లేక నానాతంటాలు పడుతున్నారని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆప్రాంతవాసులు గురువారం డీఈ సీహెచ్ ఉపేందర్‌కు వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా అజయ్‌సారథిరెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి గ్రామంలో ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీలలో పేదలకు 120 గజాల చొప్పున ఇచ్చి పట్టాలు ఇచ్చిందన్నారు. కానీ, సౌకర్యాలు కల్పించలేదని తెలిపారు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రమేష్, ఉమ, లక్ష్మి, సంతోష్, వెంకటనర్సయ్య, వెంకన్న, పెరుగు కుమార్, వెంకన్న, నవీన్ పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ ఎన్నిక



పద్మకు మద్దతు తెలుపుతున్న వార్డు సభ్యులు

గూడూరు: మండలంలోని గుండెంగ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్‌గా చీకటి పద్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏడుగురు వార్డు సభ్యులు గురువారం పంచాయతీ కార్యదర్శి కోటేశ్వర్‌రావుకు మద్దతు పత్రం అందించారు. గుండెంగ ఉప సర్పంచ్ కందిక స్వామి గత నెలలో అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన స్థానంలో ఉప సర్పంచ్‌గా ఎన్నుకోవడానికి పంచాయతీ కార్యదర్శి ఉన్నతాధికారుల ఆదేశం మేరకు ఎన్నిక ప్రక్రియ మొదలు పెట్టారు. దీంతో బీఆర్ఎస్‌కు చెందిన ఏడుగురు వార్డు సభ్యులు వారిలో ఒకరైన చీకటి పద్మకు ఏకగ్రీవంగా మద్దతు పలికి, ఉప సర్పంచ్‌గా ఎన్నుకుని, చెక్‌పవర్ మద్దతు పలుకుతున్నట్లు కార్యదర్శికి విజ్ఞాపన పత్రం అందించారు. ఎంపీటీసీ కిషన్, వీరన్నగౌడ్, వార్డు సభ్యులు భద్రు, హనుమ, సునీత, పార్వతి, స్వరూప, కంమ్లి, బాలు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకోవాలి

గూడూరు: సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకోవాలని ఆర్సీఓ రాంరెడ్డి, బామ్‌సెఫ్ జాతీయ నాయకుడు భీమ్లానాయక్ అన్నారు. మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా గురువారం బామ్‌సెఫ్ ఆధ్వర్యంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. సురేష్‌నాయక్, రహీంపాష, సురేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

విజయవంతం చేయాలి

బయ్యారం: ఈ నెల 11 న బెంగుళూరులో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పల్లి అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం బయ్యారంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. రమేష్‌మాదిగ, శ్యామ్, నాగార్జున, సిద్దార్థ, గణేష్, శ్రీను, రవి, ఉమేష్ ఉన్నారు.

పిల్లలు ఆడుకునేందుకే పార్కులు

మహబూబాబాద్: పిల్లలు ఆడుకోవడానికి పార్కులు ఏర్పాటు చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. 19వ వార్డు పరిధిలో నిర్మిస్తున్న పిల్లల పార్క్ పనులను గురువారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో రాజు, జగన్, తదితరులు పాల్గొన్నారు.

జడ్జికి ఎస్పీ శుభాకాంక్షలు



మహబూబాబాద్ రూరల్ : జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ ను జిల్లా కోర్టులో గురువారం ఎస్పీ శరత్ చంద్ర పవార్ మర్యాద పూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కోర్టు పీపీ చిలుకమారి వెంకటేశ్వర్లు ఉన్నారు.

కొనసాగుతున్న ఆమరణ దీక్ష

డోర్నకల్: మండలంలోని అందనాలపాడులో పోలీస్ ఉద్యోగ అభ్యర్థి సండ్లపట్ల నాగరాజు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రెండో కొనసాగింది. ఆయనకు సీపీఎం నాయకులు శెట్టి వెంకన్న, బొబ్బ వెంకటరెడ్డి, దాసరి మల్లేశం తదితరులు సంఘీబావం తెలిపారు. కాగా, దీక్షతో నాగరాజు ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తోంది.

సోనియా గాంధీ కోలుకోవాలని పూజలు

మహబూబాబాద్ రూరల్ : ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ కోలుకోవాలని మహబూబాబాద్ పట్టణంలోని సాయిబాబా గుడిలో కాంగ్రెస్ నేతలు గురువారం పూజలు చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకటినాయక్ మాట్లాడారు. ఓబీసీ అర్బన్ అధ్యక్షుడు లింగాల వీరభద్రం గౌడ్, వెన్నమల్ల వెంకటస్వామి, తేజావత్ శంకర్, గాడిపెల్లి వెంకన్న, నరేష్, విజయ, కర్ణాకర్, యుగంధర్ పాల్గొన్నారు.

నేడు హోమియో వైద్య శిబిరం

గూడూరు: మండలంలోని మర్రిమిట్టలో నేడు (శుక్రవారం) హోమియో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యురాలు ఆర్. రజిత తెలిపారు. మండల కేంద్రంలోని వైద్యశాలలో గురువారం ఆమె మాట్లాడుతూ.. హోమియో శాఖ ద్వారా గ్రామాల్లో ప్రతీ రోజూ ఇంటింటా ఆరోగ్య సర్వే చేపడుతున్నామన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేడు నిర్వహించే శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

వివేకానంద విగ్రహం ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్: తొలగించిన స్వామి వివేకానంద విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని భారత్ వికాస్ పరిషత్ ప్రాంత గ్రామీణ వికాస్ యోజన కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్, మున్సిపల్ కార్యాలయాల్లో వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. రోడ్డు విస్తరణలో భాగంగా స్వామి వివేకానంద సెంటర్‌లోని విగ్రహాన్ని తొలగించారని తెలిపారు. తిరిగి వెంటనే ప్రతిష్ఠించాలని కోరారు. నాగేందర్, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో మొగిలిచర్ల వాసి మృతి

కురవి: మండలంలోని మొగిలిచర్ల గ్రామానికి చెందిన పేడూరి ఉమేష్(30) హైదరాబాద్‌లో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. మొగిలిచర్లకు చెందిన పేడూరి అప్పయ్య కుమారుడు ఉమేష్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడికి ఆరు నెలల క్రితం రాజోలుకు చెందిన అమ్మాయితో వివాహం అయింది.

క్రీడలు దేశభక్తిని పెంపొందిస్తాయి

చిన్నగూడూరు: క్రీడలు దేశభక్తిని పెంపొందిస్తాయని ఎస్సై రవి కుమార్ అన్నారు. గురువారం మండలంలోని గుండంరాజుపల్లిలో గల్లీ గ్యాంగ్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించగా రవి కుమార్, బీఆర్ఎస్ మండల నాయకులు మూల మురళీధర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.

చేయూత

తొర్రూరు: పేద బిడ్డల విద్యకు చేయూత అవసరమని సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి అన్నారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన పేద విద్యార్థిని యారి రిబ్కాకు నాగవాణి రూ.10 వేల విలువ చేసే నీట్ పుస్తకాలు అందించారు. ఎఫ్ఎంఎం సేవా సంస్థ సహకారంతో పుస్తకాలు అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. నారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

మరిపెడ రూరల్: పేదల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మండలం తండధర్మారం గ్రామానికి చెందిన ఎం.జగన్‌కు సీఎం సహాయ నిధి కింద రూ.60 వేలు చెక్కు మంజూరు ఎమ్మెల్యే రెడ్యానాయక్ గురువారం లబ్ధిదారుడికి అందజేశారు. ఎంపీపీ గుగులోతు అరుణ, గుగులోతు రాంబాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూతనందించాలి

డోర్నకల్: పదో తరగతి విద్యార్థులకు దాతలు చేయూతనందించాలని స్థానిక జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు మరియా మాణిక్యం కోరారు. గత కొద్ది రోజులుగా పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ అందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులతో పాటు పలువురు దాతలు ఆర్థిక సాయం అందిస్తున్నారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు కోయిల రాజేశ్వర్‌తో పాటు సమీపం బంధువు అమెరికాలో ఉద్యోగం చేస్తున్న గంద్రప్రతిమ రూ.5,500 నగదు విరాళం ప్రకటించగా గురువారం హెచ్ఎం 10వ తరగతి విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.రాజేశ్వర్, సునీల్, ప్రసాద్, మధు, దేవేందర్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి అభినందనీయం

గూడూరు: ప్రజాప్రతినిధులు విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని పాటిమీదిగూడెం ఎంపీపీఎస్ ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు వాంకుడోతు గోపీనాథ్ అన్నారు. మండలంలోని పాటిమీదిగూడెం పాఠశాలకు గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేం వెంకటక్రిష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ ఆరె వీరన్న రూ.18 వేల విలువైన సౌండ్ సిస్టమ్స్ అందించారు.

నేడు విద్యార్థులకు పోటీలు

కేసముద్రం: సంక్రాంతి పండుగ సందర్భంగా కేసముద్రంవిలేజ్ జెడ్పీఎస్ఎస్‌లో శుక్రవారం 8, 9వ తరగతి విద్యార్థులకు నటరాజ కళానికేతన్ ఆధ్వర్యంలో మండల స్థాయి వ్యాసరచన, వక్తృత్వ, పాటల పోటీలను నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు చీకటి వెంకట్రాంనర్సయ్య, కన్వీనర్ బండారు నరేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

పోరాట ఫలితంగా టెన్త్ మెమో

కురవి: గత ఏడాది కురవిలోని ఏకలవ్య గిరిజన బాలికల మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుకున్న చింత శ్రీనిధి రాజపుత్రిస్వేరేకు అందరి పోరాట ఫలితంగా టెన్త్ మెమోలో తప్పులు సరిదిద్ది ఇచ్చినట్లు బాలిక తండ్రి సదానందం, గిరిజన సంఘం జిల్లా నాయకుడు మాలోత్ కిషన్ నాయక్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చింత శ్రీనిధిరాజపుత్రిస్వేరో పేరును తప్పుగా రాసి పంపడం వల్ల ఎస్సెస్సీ బోర్డు హాల్ టికెట్‌లో తప్పుగా పేరు ఇచ్చిందని తెలిపారు. అనేక పోరాటాలు, సాక్షిలో వచ్చిన కథనాల వల్ల మెమోలో సరిగా ముద్రించి పంపించారని తెలిపారు.

మర్రిగూడెంలో సంత ప్రారంభం

గార్ల:మండలంలోని మర్రిగూడెం వెంకటేశ్వరస్వామి దేవాలయం వెనుకభాగంలో ఈనెల 7వ తేదీన సంత ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ అమర్‌చంద్ తెలిపారు. ఈమేరకు గురువారం స్థానిక వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో సంత ప్రారంభ వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ప్రతీ శనివారం సంత నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తునగర్ విజయ్‌కుమార్, మధుస్వామి, జడ శ్రీను పాల్గొన్నారు.

ఉప్పరపల్లి అయ్యప్ప ఇరుముడి పూజలు

కేసముద్రం: మండలంలోని ఉప్పరపల్లిలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో గురువారం అయ్యప్పస్వాములు ఇరుముడి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన గురుస్వామి నర్సింహరెడ్డి అనే 90 యేళ్ల వృద్ధుడు 39సార్లు అయ్యప్పమాల ధరించిన సందర్భంగా, గురుస్వామి తరాల సంపత్ సమక్షంలో ఇక్కడి ఆలయంలో పూజాకార్యక్రమాన్ని నిర్వహించారు.